సైన్యంలో ఎంపికైన యువకులకు సన్మానం

యువకులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఉట్నూర్, డిసెంబర్ 15(ఆంధ్రప్ర భ): ఉట్నూర్ మండలంలోని ఉమ్రి గ్రామానికి చెందిన నలుగురు యువకులు భారత సైన్యంలో ఎంపికయ్యారు. వీరు తిత్రే జితేందర్ (సిఐఎస్ ఎఫ్) కటారే మేఘాశ్యాం.జాడి మహేష్.బిఎస్ఎఫ్, బామన్ ధన్‌షీర్ సిఆర్‌పిఎఫ్ దేశసేవ చేయడమే లక్ష్యంగా సైన్యంలో చేరామని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని యువత సైన్యంలో చేరడానికి ఆసక్తిగా ఉండాలని , గ్రామ యువకులు తిత్రే సంతోష్, గోవిందలు వారిని అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామపెద్దలు , యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

నార్నూర్,డిసెంబర్15(ఆంధ్రప్రభ): నార్నూర్ మండలకేంద్రంలోనిఒక బీద కుంటుంబము నుండి ఓ స్థాయి వరకు పోయి బిఎస్ ఎఫ్ ఉద్యుగం సాదించి నందుక ు నార్నూర్ కు గ్వకారణం అంటూ సయ్యద్ జునైద్ . కాంబ్లె కిరణ్ లకు మండల కాంగ్రెస్ యువజన నాయకులు మొహమ్మద్ ఆధ్వర్యంలో నార్నూర్ గాంధీ చౌక్ వద్ద సైనికులకు మర్యాద పూర్వకంగాశాల్వా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యూత్ అధ్యక్షులు మొహమ్మద్ మాట్లాడుతూ ప్రతి యువత జూనైద్, కిరణ్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తమ తల్లిదండ్రులకు ఉన్న ఉరుకు మంచి పేరు అన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూత్ అధ్యక్షులు.యువకులు షైక్ జాకీర్ సైబాజ్ ఖాన్ .జునేద్ . షైక్ అబ్బూ మండల్ సీనియర్ కాంగ్రెస్ మాజీ అద్యాపకుడు దస్తగిర్ షైక్ సలీమ్, షేక్ నజీర్.షైక్ జాబ్బార్.షైక్ ముసబీర్.షైక్ బాబా,గౌతమ్, సక్కారం. నార్నూర్ మండల్ యువ నాయకుడు సయ్యద్ యాసీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

యువకులను సన్మానిస్తున్న గ్రామస్తులు, నాయకులు

బాధిత కుటుంబ సభ్యులకు నాయకుల పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి, సుగుణక్క

ఇంద్రవెల్లి, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ): మండల కేంద్రంలోని భీంనగర్ కాలనీకి చెందిన వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు జెల్పట్ గోవింద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జెల్పట్ మారుతి తల్లి జెల్పట్ పద్మిన బాయి శుక్రవారం మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకురాలు ఆత్రం సుగుణ ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరత్ వాగ్ విశాల్, తదితరులు పాల్గొన్నారు

నేరడిగొండ, డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ): మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రఫుల్ రెడ్డి సోదరుడి కుమారుడు అల్లూరి కార్తీక్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తేజపూర్ లోని వారి నివాసానికి చేరుకొని కుటుంభ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్తీక్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.పరామర్శించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి,మహమ్మద్ ఇర్ఫాన్,సునీల్ జాదవ్,విశాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ): ఆదిలాబాద్ రూరల్ మండలం బంగారిగూడకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త అనకగంగారాం శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.కాగా ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కాంగ్రెస్‌లో కీల కంగా పనిచేస్తూ..పార్టీని ప్రాణంగా భావించి, సామాజి కంగా పనిచేసిన వ్యక్తి గంగారాం అనారోగ్యం తో మృతి చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని సుగుణక్క హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నలిమెల నవీన్ బండి నరసింహాచారి, సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు వున్నారు.

అన్నదానం

బెల్లంపల్లి, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ): అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము ఆదివారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 301వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సొల్లేటి మహాన్విక రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నానమ్మ-తాతయ్య సొల్లేటి మధులత- కీ శే రాజారెడ్డి, అమ్మ-నాన్న: సొల్లేటి సౌజన్య-సందేష్ రెడ్డి, అక్క : సొల్లేటి సాన్విక రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 301వ అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిం దన్నారు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణఅమూల్య, గన్నేవరం తిరుమలచారి, రంగ సురేష్, చెందుపట్ల లింగ మూర్తి, కెశబొయిన శ్రీనివాస్, సైయ్యద్ పాషా పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న దాతలు

సస్పెన్షన్ రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలి

కాసిపేట,డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ): కాసిపేట మండలం డిటిడిఓ గంగారాం పై వున్న సస్పెండ్ రద్దు చేసి, విధుల్లోకి తీసుకోవాలని, ఆదివాసీ సేనా మండల అధ్యక్షులు మడావి వెంకటేశ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సంబంధం లేని వ్యవహారానికి బాధ్యుడిని చేయడం, విధుల్లోకి అనుమతివ్వాలని కోర్టు ఆదేశాలున్నప్పటికి, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైన గంగారాం ను విధుల్లోకి తీసుకోకుంటే ఆందోళనలకు సిద్ధపడతామని హెచ్చరించారు.

ముదిరాజ్‌లకు ప్రాతినిధ్యం గర్వకారణం

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ): హైదర్‌గూడ లోని మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యాలయం లో ఆదివారం మనముదిరాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ లో అత్యధిక జనాభా కల్గిన ముదిరాజ్ జాతికి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం ఎంతో గర్వకారణం ఉంది అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజ్ లను 2000 గ్రామాలలో సర్పంచులుగా, 500 మంది ఎంపీటీసీ లను మరియు 100 కు జేపీటీసీ లను గెలిపించడం లక్ష్యంగా పని చేయాలని ముదిరాజ్ లకు విజ్ఞప్తి చేశారు మంత్రి వర్గంలోకి ముదిరాజ్ లను వెంటనే తీసుకోవాలని సీఎం రేవంత రెడ్డి ని కోరారు.ముదిరాజ్ జనాభా దామాషా ప్రకారం రెండు ఎంఎల్సీ స్థానాలు కేటాయించా లని కోరారు ఈ కార్యక్రమంలో మన ముదిరాజ్ మహాసభరాష్ట్రప్రధాన కార్యదర్శులు మద్దెల సంతోష్ ముదిరాజ్ సలేంద్ర శివయ్య ముదిరాజ్ యువత ప్రధాన కార్యదర్శి తెలుగు రిషి కుమార్ ముదిరాజ్ సీనియర్ జర్నలిస్ట్ బల్ రామ్ ముదిరాజ్ పిట్ల నగేష్ పగిడలసుధాకర్ , తుమ్మల గంగాధర్ సల్లా వెంకటేష్, యాటకారి సిద్దేశ్వర ముదిరాజ్ , బుద్దన బోయిన బిందు శ్రీ, చిట్టెం ప్రణీత్ ,శ్రీనివాస్ నెహ్రూ నాయక్ పోట్ల కాయల వెంకటేష్ పండుగ రేణుక వెంకటేష్ అశోక్, గోపాల్,వెంకట చారి, ద్యా న బోయిన శ్రీకాంత్ ముదిరాజ్, శీల మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

శంకర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు అందిస్తున్న కాంగ్రెస్ నాయకుడు రత్నం ప్రదీప్

కాసిపేట, డిసెంబర్ 15 (ప్రభన్యూస్) కాసిపేట మండలం పాత తిరుమలా పూర్, కొలాంగూడ గిరిజన గ్రామాల ప్రజలకు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రత్నం ప్రదీప్ దుప్పట్లు అందించారు. ప్రదీప్ మాట్లాడుతూ, పెరుగుతున్న చలి ప్రభావంతో గుట్టల ప్రాంతం లో వుంటున్న గిరిజనులను సహాయం అందించాలని ఉద్దేశంతో పేద కుటుంబాలకు దుప్పట్లను అందించినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ - వేలం ప్రకటన

యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్ ఫినా) వారు అనేకసార్లు నోటీసులు ఇచ్చిన తరువాత కూడా సంబంధిత భాతాదారులచే గడువు మీరిన లేదా చెల్లించుటలో విఫలమైన లేదా మార్జిన్ మీరిన భాతాలకు (దిగువ తెల్పిన) చెందిన బంగారు ఆభరణాల యొక్క వేలం నిర్వహించుటకు నిర్ణయించినారు. శుక్రవారం 27-12-2024 ఉ॥ 10.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల మధ్యన దిగువ పేర్కొన్న సంబంధిత శాఖల వద్ద వేలం నిర్వహించబడును. ఇది వేలం ప్రక్రియ ముగిసే వరకు కొనసాగుతుంది.

MANCHERIAL: 8736253385 **FEDGL00060**014434, 014442, 014453, 014455, 014457, 014467, 015688, 015703

ఒకవేళ ప్రదేశం లేదా తేదీలలో మార్పు ఉంటే, మా వెబ్‌సైట్ www.fedfina.com పై ప్రదర్శించబడును. పాల్గొనే బిడ్డర్లందరికీ వారిచే సమర్పించబడిన బిడ్ల యొక్క అంగీకారం లేదా తిరస్కారానికి సంబంధించి తదుపది తెలియజేయడం జరుగుతుంది. వారి ఆభరణాలను విడుదల చేయదలచిన భాతాదారులు వారిచే ఆభరణములు తనఖా ఉంచిన బేస్ శాఖ వద్ద దర్శించగలరు. లేదా 26-12-2024న లేదా ఆలోపు పైన పేర్కొనబడిన నెంబర్ వద్ద సంప్రదించగలరు.

వేలం సంబంధిత శాఖల వద్ద నిర్వహించబడును. ఏ కారణాలచేతనైనా ఇవ్వబడిన గడువు తేదీన వేలం పూర్తికానియెడల దానికి సంబంధించి వేలం మా వెబ్‌సైట్‌పై వివరాలు ప్రదర్శించిన తరువాత జిల్లా స్థాయి శాఖ వద్ద తదుపరి పని రోజులలో నిర్వహించబడును. దీనికి సంబంధించి ఎటువంటి తదుపరి సమాచారం ఇవ్వబడదు.

ఆదిలాబాద్: 16-12-2024

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కొరకు
సం/- అధీకృత సంతకందారు

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహితలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు. రుణగ్రహితలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 డిసెంబరు, 2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహిత లతో సహా అందరు భాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం	శాఖ	భాతా నెం.	భాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	భాతా తెరచిన తేదీ	చెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942511302	ముద్దం	తండ్రి ముద్దం పోశయ్య	1-1/2, నారాయణపూర్, రెబ్బెన కుమరం, అదిలాబాద్, తెలంగాణ-504292	29-04-2024	93,205.95

వేలం తేది : 30 డిసెంబరు, 2024 న మ॥ 03.00 గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని భాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్